నంబర్ అనాలజీ–1

నంబర్ అనాలజిలో కూడా మొదట రెండు నంబర్లనే ఇస్తారు. వాటి మధ్య ఉన్న సంబంధాన్ని కనుక్కొని సమాధానాన్ని గుర్తించాలి. నంబర్ అనాలజిలో ఈ కింది సంబంధాలు ఉండొచ్చు.

- మొదటి సంఖ్యను వర్గం చేస్తూ రెండో సంఖ్యగా రాయడం
- మొదటి సంఖ్య వర్గానికి 1, 2 లేదా 3 కలపడం గానీ తీసివేయడం గానీ చేస్తూ రెండో సంఖ్యగా రాయడం
- మొదటి సంఖ్య వర్గానికి అదే సంఖ్యను కలపడం గాని, తీసివేయడం గాని చేస్తూ రెండవ సంఖ్యగా రాయడం
- మొదటి సంఖ్యను ఘనం చేస్తూ రెండో సంఖ్యగా రాయడం, మొదటి సంఖ్య ఘనానికి 1, 2 లేదా 3 కలపడం గానీ తీసివేయడం గానీ చేస్తూ, రెండో సంఖ్యగా రాయడం, మొదటి సంఖ్య ఘనానికి అదే సంఖ్యను కలపడం గానీ, తీసివేయడం గానీ చేస్తూ రెండో సంఖ్యగా రాయడం
- మొదటి సంఖ్యకు ఏదైనా ఒక స్థిర సంఖ్యను కలపడం లేదా తీసివేయడం లేదా గుణించడం లేదా భాగించడం చేసి రెండో సంఖ్యగా రాయడం
- మొదటి సంఖ్య వర్గానికి లేదా ఘనానికి ఏదైనా ఒక స్థిర సంఖ్యను కలపడం గానీ, తీసి వేయడం గానీ, గుణించడం గానీ, భాగించడం గానీ చేస్తూ రెండో సంఖ్యగా రాయడం
- మొదటి సంఖ్యను ఏదైనా ఒక స్థిర సంఖ్యచే గుణిస్తూ, దాని నుంచి మరో స్థిర సంఖ్యను తీసివేయడం లేదా కలపడం గానీ చేస్తూ రెండో సంఖ్యగా రాయడం
- మొదటి సంఖ్యలోని అంకెల మొత్తాన్ని లేదా లబ్ధాన్ని రెండో సంఖ్యగా రాయడం

ఇలా ఏ విధంగానైనా ఆ సంఖ్యలు ఇవ్వవచ్చు. ఈ సంఖ్యలను ఈ సంబంధాలలో మాత్రమే ఇవ్వాలి అనే నిబంధన ఏమీ లేదు కాబట్టి వారు ఏ పద్ధతిలోనైనా అడుగవచ్చు. ఇంతవరకు పైన చెప్పిన కొన్ని పద్ధతులలో మొదటి సంఖ్యగా చెప్పుకున్న దానిని, రెండో సంఖ్యగా; రెండో సంఖ్యగా చెప్పుకున్న దానిని మొదటి సంఖ్యగా ఇవ్వవచ్చు. ఉదాహరణకు మొదట వర్గ సంఖ్య ఇచ్చి, దాని వర్గమూలాన్ని రెండో సంఖ్యగా ఇవ్వవచ్చు. నంబర్ అనాలజిపై పట్టు రావాలంటే ఈ కింది వాటిపై పరిపూర్ణ పరిజ్ఞానాన్ని సాధించాలి.

- 1 నుంచి 11 వరకు ఘనాలు
- 1 నుంచి 35 వరకు వర్గాలు
- 100 వరకు ప్రధాన సంఖ్యలు
- చిన్న చిన్న కూడికలు, తీసివేతలు, గుణకా రాలు, భాగహారాలు వేగంగా చేయడం.

● భాజనీయత సూత్రాలు

నంబర్ అనాలజిలో కొన్ని సందర్భాలలో ఒక ప్రశ్నకు ఒకటి కన్నా ఎక్కువ సమాధానాలు వచ్చే అవకాశం ఉంది. అందులో ఏదో ఒకటి ఆప్షన్‌లలో ఉంటే దానిని గుర్తించవచ్చు. అన్ని సమాధానాలు ఉంటే ''పైవన్నీ'' అని చివరి ఆప్షన్‌గా ఉంటుంది. దానిని గుర్తించాలి.

కొన్ని ఉదాహరణలు :

1)5 : 25 : : 7 : .....

ఎ) 45 బి) 47 సి) 49 డి) 51

సమాధానం (సి)

5 వర్గం 25 ; అదే విధంగా 7 వర్గం 49

2)4 : 18 : : 6 : .....

ఎ) 38 బి) 36 సి) 34 డి) 30

సమాధానం (ఎ)

$4^2+2 = 16+2 = 18$ అదే విధంగా

$6^2+2 = 36+2 = 38$

3)12 : 140 : : 13 : .....

ఎ) 160 బి) 165 సి) 169 డి) 173

సమాధానం (బి)

$12^2-4 = 144-4 = 140$ అదే విధంగా

$13^2-4 = 169-4 = 165$

4)7 : 56 : : 9 : .....

ఎ) 81 బి) 85 సి) 90 డి) 91

సమాధానం (సి)

$7^2+7 = 49+7 = 56$ అదే విధంగా

$9^2+9 = 81+9 = 90$

5)15 : 210 : : 16 : .....

ఎ) 256 బి) 225 సి) 272 డి) 240

సమాధానం (డి)

$15^2-15 = 225-15 = 210$ అదే విధంగా

$16^2-16 = 256-16 = 240$

6)7 : 343 : : 9 : .....

ఎ) 729 బి) 81 సి) 9 డి) 0

సమాధానం (ఎ)

7^3 = 343 ; అదే విధంగా 9^3 = 729

7)4 : 68 : : 6 : .....

ఎ) 42 బి) 222 సి) 216 డి) పైవన్నీ

సమాధానం (బి)

4^3+4 = 64+4 = 68 అదే విధంగా

6^3+ 6 = 216+6 = 222

త8) 2 : 6 : : 4 : .....

ఎ) 20 బి) 16 సి) 60డి) 64

సమాధానం (సి)

2^3–2 = 8–2 = 6 అదే విధంగా

4^3–4 = 64 – 4 = 60

9)9 : 45 : : 12 : .....

ఎ) 24 బి) 36 సి) 48డి) 60

సమాధానం (డి)

9 $\underline{5}$ = 45 అదే విధంగా 12 $\underline{5}$ = 60

10) 84 : 42 : : 66 : .....

ఎ) 36 బి) 33 సి) 30 డి) ఏదీ కాదు

సమాధానం (బి)

మొదటి సంఖ్యలో సగం రెండో నంబరు

$\frac{84}{2}=42$ అదే విధంగా $\frac{66}{2}=33$

11) 3 : 7 : : 6 : .....

ఎ) 12 బి) 13 సి) 14డి) 15

సమాధానం (బి)

మొదటి సంఖ్యను 2 చేత గుణించి 1 కలిపారు.

3 $\underline{2}$ + $\underline{1}$ = 7 అదే విధంగా 6 $\underline{2}$ + $\underline{1}$ =13

12) 9 : 35 : : 12 : .....

ఎ) 36 బి) 46 సి) 47డి) 48

సమాధానం (సి)

మొదటి సంఖ్యను 4 చేత గుణించి 1 తీసివేశారు

$9 \times 4-1 = 35$ అదే విధంగా $12 \times 4-1 = 47$

13) 342 : 9 : : 421 : .....

ఎ) 6 బి) 7 సి) 8 డి) 9

సమాధానం (బి)

మొదటి సంఖ్యలోని అంకెల మొత్తం రెండో సంఖ్య

$3 + 4 + 2 = 9$ అదే విధంగా $4 + 2 + 1 = 7$

14) 123 : 6 : : 234 : .....

ఎ) 12 బి) 24 సి) 36 డి) 48

సమాధానం (బి)

మొదటి సంఖ్యలలోని అంకెల లబ్ధం రెండో సంఖ్య $1 \times 2 \times 3 = 6$

అదే విధంగా $2 \times 3 \times 4 = 24$

15) 16 : 64 : : 25 : .....

ఎ) 50 బి) 75 సి) 115 డి) 125

సమాధానం (డి)

మొదటి రెండు సంఖ్యలు వరుసగా

$4^2 : 4^3$ అదే విధంగా $5^2 : 5^3$

$5^3 = 125$

16) 6 : 36 : : 7 : .....

ఎ) 42 బి) 49 సి) పై రెండు డి) ఏదీ కాదు

సమాధానం (సి)

మొదటి సంఖ్యను '6' చేత గుణిస్తే రెండో సంఖ్య వస్తుంది.

$6 \times \underline{6} = 36$ అదే విధంగా $7 \times \underline{6} = 42$

42 ఒక సమాధానం మరో కోణంలో మొదటి సంఖ్య వర్గం రెండో సంఖ్య

$6^2 = 36$ అదే విధంగా $7^2 = 49$

ఈ ప్రశ్నకు ఒక కోణంలో 42, మరో కోణంలో 49 సమాధానం అవుతున్నాయి. కాబట్టి (సి) సమాధానం అవుతుంది.